మా సభ్యులకు,
శ్రేయోభిలాషులకు,
ఏజెంట్లకు
దీపావళి
శుభాకాంక్షలు

సిరివర్షిణిలో
సభ్యత్వం
ఉజ్వల భవితకు
శ్రీకారం

సిరివర్షిణి
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
ప్లాట్ నెం-3, 3వ ఫ్లోర్, సిటీ హాస్పిటల్ ప్రక్కన, వాల్తేరు మెయిన్ రోడ్,
విశాఖపట్నం. ఫోన్ : 554699

కలవరవడ్డాయ్– ఎవరీ కొత్త పక్షులని!

ఊరిన ఆయాసాన్ని అణచుకుంటూ– 'బుచ్చీ! మన పెళ్లి మేళం గుర్తొస్తోందే!' ఎందుకు రాదూ– పెళ్లి మేళం ఖర్చు యావత్తు మగపెళ్లివారిదే అన్నారు.

తంజావూరు నించి సన్నాయి దిగుతుందన్నారు.రామడోళ్ళు నౌబత్ ఖానాలు, తౌషామరపాలు, తప్పెట్లూ, బోగంమేళం– భూమీ ఆకాశం దద్దరిల్లుతుందన్నారు. ఆఖరికి ఏ మేళమూ లేకపోయె. సడీ చప్పుడూ లేకుండా పెళ్లేవిటని మావూరి గంగిరెద్దు సాంబయ్యని బతిమాలితే తూతూ అనిపించాడు. చివరకి వాడికి ఒక్క వరహా యిప్పించేసరికి మా తల ప్రాణం తోకకి వచ్చింది–'

'ఇదిగో బోసినోరు వేసుకుని అట్టే వాగకు. మీవాళ్లు తక్కువా– అయిదురోజుల పెళ్లని చివరకి ఏడువూటల భోజనంతో సరిపెట్టలా?'

'పీపీ... పీ... బూపీ...'

'పెళ్లివారు దిగిన వూట పొద్దుపోతే ఏకభుక్తం– మరోవూట శనివారం ఉపోషాలంటిరి. అని తక్కువ తిన్నారా– జోడు గుండిగల పిండి వులిహోర, రెండు గోకర్ణాల అల్లప్పచ్చడీ విడిదికి పంపితే గుండిగలూ గోకర్ణాలూ తోమే పనుంటే ఒట్టు. రెండుకావిళ్ల మజ్జిగ మాయం చేస్తిరి. ఆరెకరం అరటిగెలలు ఒంటెద్దు బండిలో తోలితే కిష్కింధావుర అగ్రహారీకుల్లాగా తొక్కలన్నా మిగిల్చారూ!

బూబూ... పీపీ...'

'ఏ బొంద... వంటలన్నీ ఔషధప్రాయంగా చచ్చాయ్– దర్భవుల్లతో వెయ్యి వడ్డించారు. బూజు బంతిలో... పీ... బూ...'

'మీ మొహాలకు అదే ఎక్కువ అన్నాడు మా బాబయ్య'

'తూ... పీపీ'

'అసలు శాకాల్లో ఘనపంచరత్నాలని చెప్పేసి వున్నాయ్. గుత్తి వంకాయ కూర, కందబచ్చలి, మంచి గుమ్మడి శెనగపప్పు..' అనగానే అత్తయ్య అందుకుని.

'పనసపొట్టు ఆవపెట్టు, అరటికాయ అంటువులును– తెలుసు. ఈ ఐదున్నూ ఘన పంచరత్నాలు. ఈ అరవై ఏళ్లలో ఘడియకోసారి. వినీవినీ నా చెవులు చిల్లులు పడ్డాయి నీ వుణ్యాన– పెట్టుకోడానికి దుద్దుల్లేవు గాని చిల్లులు మాత్రం మిగిలాయి...'

'ఇదిగో ప్రస్తావన మార్చకు. నేను ఘోషిస్తోంది పాకశాస్త్రం గురించి'

'బుబూ... పి...పీ...'

'అన్ని వేదాలేగా పాక వేదం కూడా అపేరుషేయం అంటే నీకు తెలియదు. నిరక్షర కుక్షివి. అంటే కూడా తెలియదు. సరే పోనీ పరంపరగా సంక్రమించే విద్య– పాక వేదంలో కూడా ఉదాత్త అనుదాత్తాలు పాటించవలె' అనగానే 'బుబు బూబు పిపిపీపీ... పీపి పీపిపి బూబుబూ– ఇవేగా ఉత్తుత్త అత్తాలంటే'– 'పారెయ్ వెధవ బూరా అవతల పారెయ్. వయోధర్మం లేకుండా ఏమిటా పిల్లచేష్టలు' అంటూ అత్తయ్య చేతిలో బూరాలాగి అవతల పారేశాడు. అత్తయ్య కొబ్బరి మట్టమీంచి లేచి మావయ్య చేతిలో బూరా లాక్కోబోయింది. ఇద్దరి మధ్యా పెనుగులాట ప్రారంభమైంది. మరికాసేపటికి పిలక అత్తయ్య చేతిలోనూ కొప్పమావయ్య. గుప్పిట్లోనూ వున్నాయి. ఆ పట్టులో వుండగా 'పీపీ' అన్న బూరా మోతకి ఇద్దరూ గుప్పెట్లు వదలి వెనక్కి చూశారు. ఎవర్రా అన్నట్టు.

'నేనే! బూరా దారిలో దొరికితే...' అని గొణిగాను

మావయ్య మట్టకి చుట్టుకుపోయిన కాశీతువ్వాలు తీసి విదిలించి–

'ఊదరా– బాహా ఊదు– ఎటూ వూరంతా బాకా వూదుతున్నావుగా వున్నవీ లేనివీ'

'..........'

